# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
prajakshetram.in

సంపుటి: 01 | సంచిక: 283 | హైదరాబాద్ | ఆదివారం | 30-03-2025 | పేజీలు: 08 | వెల 4/-



రిపోర్టర్లు కావలెను
ప్రజాక్షేత్రం
కాల్ : 9177920459


# ఉగాది

## సబ్బండవర్గాలకు గొప్ప పండగ


ఈ ఏడు సమృద్ధిగా పంటలు పండాలి

ప్రజల్లో నూతనోత్సాహం నిండాలి

రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

02






## జీహెచ్ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు కాంగ్రెస్ దూరం



02

## హిమాచల్ ప్రదేశ్ తో విద్యుత్ ఒప్పందం

విద్యుత్ డిమాండ్ దృష్టిలో పెట్టుకుని డిమాండ్

సిమ్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు



02

## భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రహదారుల విస్తరణ

**ప్రజా అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లు**

**భవిష్యత్తులో అవసరాలకు తగ్గట్లు రోడ్ల విస్తరణ**

**అవసరమైతే కొత్త రోడ్లు నిర్మించాలి:సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా అనుసంధాన (లింక్) రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్మెంట్

..మిగతా 2వ పేజీలో




## ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

16 మంది మావోయిస్టులు మృతి

భద్రతా బలగాలకు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు

ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలు



02

## బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి


కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత బీజేపీది

కులసర్వేలో అక్రమాలు

నిజమైన గణాంకాలను బయటపెట్టాలి

రిజర్వేషన్ల పెంపునకు

బీఆర్ఎస్ పోరాటం : ఎమ్మెల్సీ కవిత



02

## రిటైర్డ్ ఉద్యోగులను పంపిస్తారా?

అధికారులు, ఉద్యోగులపై

ప్రభుత్వ వైఖరిలో అస్పష్టత

అనుకూల అధికారులను

కొనసాగించేందుకు ప్రణాళిక

ఎక్స్టెన్షన్‌పై ఉన్న

అధికారుల తొలగింపు ఉత్తదేనా?

సీఎస్ ఆదేశాలు ప్రచార ఆర్భాటమేనా?



02

## గురుకులాల నిర్వహణలో సర్కార్ ఫెయిల్

చిన్న జ్వరానికి విద్యార్థులు చనిపోతున్నారు

సరైన చికిత్స అందించకపోవడం వల్లే మరణాలు

గురుకుల విద్యార్థి నిఖిల్ మృతి

బాధాకరమన్న మాజీ మంత్రి హరీశ్ రావు



02

# జీహెచ్ఎంసీ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు కాంగ్రెస్ దూరం

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ పోటీ చేయడం లేదా? ఎందుకొచ్చిన రిస్క్ అనుకుంటోందా? అధికారంలో ఉండి కూడా రిస్క్ అనుకోవడం వెనక రీజనేంటి? ఏ విషయంలో హస్తం పార్టీ వెనక్కి తగ్గుతోంది? ఎక్కడ జరగబోతోందా ఎన్నిక? తెలంగాణలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల టైం దగ్గర పడుతోంది. ఏప్రిల్ 4 తో నామినేషన్ గడువు ముగుస్తుంది. ప్రత్యేకించి ఇది జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్సీ సీటు కావడంతో... అన్ని వర్గాల్లో ఉత్కంఠ పెరుగుతోంది. బరిలో నిలిచేది ఎవరు... దూరంగా ఉండేది ఎవరనే చర్చలు జోరుగా నడుస్తున్నాయి. వాటి సంగతి ఎలా ఉన్నా... రాజకీయ వర్గాల్లో మాత్రం కాస్త పిక్చర్ క్లియర్ అవుతున్న సంకేతాలు కవిపిస్తున్నాయంటున్నారు. కాస్త టఫ్ సిచ్యుయేషన్ ఉన్నప్పుడు అధికార పార్టీ.. పోటీలో ఉంటుందా..? లేదంటే ఎవరికైనా మద్దతు ఇస్తుందా అని మాట్లాడుకోవడం కామన్. ఇక్కడ కాంగ్రెస్ పరిస్థితి కూడా అలాగే ఉందట. ఈ ఎన్నికలో ప్రధానంగా ప్రభావం చూపే ఓటర్లు జీహెచ్ఎంసీ కార్పొరేటర్స్. కానీ... ఈ పరిధిలో పార్టీకి అధికారికంగా ఇద్దరంటే ఇద్దరే కార్పొరేటర్స్ ఉన్నారు. ఇక ఎక్స్ అఫిషియో సభ్యులుగా రాజ్యసభ సభ్యుడు అనిల్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎమ్మెల్సీ వెంకట్‌కు ఓటు హక్కు ఉంది. ఇక బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి 20 మంది కార్పొరేటర్స్ జంప్ అయ్యారు. అలా... ఇవన్నీ కలిపి ఎట్నుంచి ఎటు లెక్కేసుకున్నా...కాంగ్రెస్ బలం పాతిక ఓట్లకు మించదు. దాంతో పార్టీ పెద్దలు పోటీ ఆలోచన విరమించుకున్నట్టు తెలుస్తోంది. తాము నేరుగా పోటీ చేసి బద్నాం అయ్యే బదులు మిత్రపక్షం ఎంఐఎంకు మద్దతిస్తే ఎలా ఉంటుందని ఆలోచిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఎంఐఎం కాంగ్రెస్ పార్టీకి అధికారికంగా మిత్రపక్షం కాదుగానీ...... మిత్రపక్షమే. రెండు పార్టీల మధ్య అలాంటి స్నేహం నడుస్తోంది.

ఇప్పుడు అసలు కాంగ్రెస్ మద్దతు ఇవ్వకున్నా... సొంతగా గెలిచేంత బలం పతంగి పార్టీకి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో అనవసరంగా... ఫాల్స్ ప్రెస్టీజ్‌కు పోయి, బరిలో నిలిచి మిత్రుడితో శత్రుత్వం పెంచుకునే బదులు మద్దతివ్వడమే బెటర్ అనుకుంటున్నట్టు తెలుస్తోంది. ఎంఐఎం మినహా మిగతా ఏ పార్టీకి ఎమ్మెల్సీని గెలిపించుకునేంత బలం లేదు. అందుకే చేత్తో మాంజా పట్టుకుని పతంగిని ఎగరనిస్తే బెటర్ అని ఆలోచిస్తున్నారట. గతంలో కాంగ్రెస్, ఎంఐఎం సహజ మిత్రులు. కానీ కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పటి నుంచి గ్యాప్ వచ్చింది. ఇప్పుడు పార్టీ అధికారంలోకి రావడంతో మళ్ళీ ఎంఐఎం దగ్గరైంది. ఈ మైత్రి కంటిన్యూ చేయడంలో భాగంగానే కాంగ్రెస్... మజ్లిస్ పార్టీకి అండగా ఉండవచ్చంటున్నారు పొలిటికల్ పండిట్స్.



# రిటైర్డ్ ఉద్యోగులను పంపిస్తారా?

- అధికారులు, ఉద్యోగులపై ప్రభుత్వ వైఖరిలో అస్పష్టత
- అనుకూల అధికారులను కొనసాగించేందుకు ప్రణాళిక
- ఎక్స్‌టెన్షన్‌పై ఉన్న అధికారుల తొలగింపు ఉత్తదేనా?
- సీఎస్ ఆదేశాలు ప్రచార ఆర్భాటమేనా?

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వంలో వివిధ పద్ధతుల్లో కొనసాగుతున్న విశ్రాంత ఉద్యోగుల తొలగింపుపై సీఎస్ శాంతికుమారి ప్రకటన చేశారు. కానీ ఉత్తర్వులు ఉత్తముచ్చటేనని ప్రభుత్వవర్గాల్లో నే చర్చ జరుగుతున్నది. ఎక్స్‌టెన్షన్ ఇస్తే చిక్కు లు వస్తాయని గుర్తించి, అందరినీ తొలగించి, ఆ తర్వాత అనుకూల అధికారులను తిరిగి తీసుకొచ్చేందుకు ప్రభుత్వంలోని కొందరు ప్లాన్ చేస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులోనే వెసులుబాటు ఇచ్చారని సచివాలయవర్గాల్లో చర్చ నడుస్తున్నది.

**కొందరికి మినహాయింపు ఇస్తారా?**

మంత్రుల వద్ద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, ఉద్యోగులకు టెర్మినేషన్ నుంచి మినహాయింపు లభించే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది. గనులశాఖ నుంచి సుశీల్ కుమార్, మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, మూసీరివర్ ఫ్రంట్ /వాటర్ బోర్డు నుంచి సత్యనారాయణ, అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులును యథాస్థానాల్లో కొనసాగించే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. వివిధ శాఖల్లో కొనసాగుతున్న చాలా మంది రిటైర్డ్ అధికారులకు లక్షల్లో వేతనాలు చెల్లిస్తున్నారు. అలా ఒక్కరికి చెల్లించే వేతనంతో నలుగురు కొత్త ఉద్యోగులను ఆ శాఖలోకి ఎలాంటి ఆర్థికభారం లేకుండా తీసుకునే అవకాశాలు ఉన్నాయని నిరుద్యోగులు చెప్తున్నారు. ప్రభుత్వం నిజాయతీగా వ్యవహరించి, విశ్రాంత ఉద్యోగులు అందరినీ తొలగించి యువతకు కొత్త ఉద్యోగాల్లో అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ జేఏసీ నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

### ఉత్తర్వులు సంగతేంటి?

ప్రభుత్వంలో పదవీ విరమణ తర్వాత కూడా 6,729 మంది అధికారులు, ఉద్యోగులు ఎక్స్‌టెన్షన్‌పై కొనసాగుతున్నారు. వివిధ శాఖలు, ప్రభుత్వ బోర్డులు, కార్పొరేషన్లు, ఏజెన్సీలలో ఎక్స్‌టెన్షన్, రీఅపాయింట్‌మెంట్, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో ఐఏఎస్ అధికారుల నుంచి అటెండర్ల వరకు ఉన్నారు. వీరందరినీ ఈ నెల 31లోగా తొలగించాలని సీఎస్ శాంతికుమారి ఇటీవల అన్నిశాఖలకు ఉత్తర్వులు జారీచేశారు. ఆది, సోమవారం సెలవు దినాలు కావడంతో ప్రభుత్వం విధించిన గడువుకు నేటితో ముగియనుంది. కానీ ప్రభుత్వ ఉత్తర్వులోనే చిన్న మినహాయింపు ఇచ్చారు. ఏదైనా శాఖలో విశ్రాంత అధికారి లేదా ఉద్యోగి సేవలు అత్యవసరం అనుకుంటే అందుకు ఆ శాఖ అధిపతి జస్టిఫికేషన్ ఇస్తే ఆ వివరణను పరిశీలించి సదరు అధికారి/ఉద్యోగిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలా? వద్దా? అనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటున్నదని ఉత్తర్వులోనే స్పష్టంచేశారు. ఈ ఒక్క వెసులుబాటు ద్వారా కాంగ్రెస్ సర్కారు తమకు అనుకూల అధికారులను మళ్లీ యథాస్థానంలో కూర్చోబెట్టే అవకాశమున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రహదారుల విస్తరణ

**మొదటిపేజి తరువాయి**

కార్పొరేషన్ (హెచ్ఆర్‌డీసీఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు.

ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు.



# ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్

- 16 మంది మావోయిస్టులు మృతి
- భద్రతా బలగాలకు, మావోయిస్టులకు ఎదురు కాల్పులు
- ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలు

**నేషనల్‌బ్యూరో మార్చి 29(ప్రజాక్షేత్రం):**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య శనివారం ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. స్థానిక గోగుండా కొండపై మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో మావోయిస్టులు కాల్పులకు దిగారు. ఎదురుకాల్పులు జరిపిన పోలీసులు 16 మందిని హతమార్చారు. ఇద్దరు భద్రతా సిబ్బందికి గాయాలయ్యాయి. సంఘటనా స్థలం నుంచి 16 మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. భారీ మొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ మీడియాకు తెలిపారు. పెద్ద సంఖ్యలో ఏకే47 రైఫిల్స్‌తోపాటు, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్ (ఎస్ఎల్ఆర్), ఇన్సాస్, రాకెట్ లాంచర్, బరెల్ గ్రనేడ్ లాంచర్ (బీజీఎల్)లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.కెర్లపాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కాల్పులు చోటుచేసుకున్నట్లు పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్‌గార్డ్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ బలగాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. గాయపడిన సిబ్బంది డీఆర్‌జీ విభాగానికి చెందిన వారిగా పేర్కొన్నారు.



# బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత బీజేపీది
- కులసర్వేలో అక్రమాలు నిజమైన గణాంకాలను బయటపెట్టాలి
- రిజర్వేషన్ల పెంపునకు బీఆర్ఎస్ పోరాటం : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీల హక్కులు, రిజర్వేషన్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లులను ఆమోదించేందుకు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఏమి చేస్తున్నాయో సమాధానం చెప్పాలన్నారు.

బీసీ బిల్లులను ఆమోదింపజేయడానికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తగిన ఒత్తిడి తేవాలని కవిత కోరారు. కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52%గా తేలిందని ఆమె గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన కులసర్వేలో బీసీల జనాభా తగ్గించి, ఓసీల జనాభా పెంచినట్లు ఆమె ఆరోపించారు. ప్రభుత్వం గ్రామాల వారీగా, కులాల వారీగా జనాభా లెక్కలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటి వరకు దానిని అమలు చేయలేదని కవిత విమర్శించారు. బీసీల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు.

కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చిందని, అయితే బీఆర్ఎస్ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లోనూ బీసీలకు రిజర్వేషన్లు పెంచుతూ చట్టాలు చేశామని ఆమె స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కారణంగా తెలంగాణలో మొత్తం రిజర్వేషన్లు 54%కి పెరిగాయని కవిత చెప్పారు. 50% పరిమితిని మించి ఉన్నందున కామారెడ్డి డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయించేందుకు పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బీసీ రౌండ్ టేబుల్ సమావేశం చివరికి బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం అందించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముగిసింది.

# గురుకులాల నిర్వహణలో సర్కార్ ఫెయిల్

- చిన్న జ్వరానికి విద్యార్థులు చనిపోతున్నారు
- సరైన చికిత్స అందించకపోవడం వల్లే మరణాలు
- మాజీ మంత్రి హరీశ్ రావు
- గురుకుల విద్యార్థి నిఖిల్ మృతి బాధాకరణమన్న మంత్రి



**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ని ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు. చిన్న జ్వరానికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనమని మండిపడ్డారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం.. 2000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని నిలదీశారు. గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని సూచించారు. చనిపోయిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

# ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ధర్మపురి టౌన్ మార్చి 29(ప్రజాక్షేత్రం)::** జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా గ్రిడ్, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతతో కలిసి పాల్గొని పలు అభివృద్ధి అంశాలపై చర్చించి తగు సూచనలు చేశారు.



# సబ్బండవర్గాలకు గొప్ప పండగ ఉగాది

- ఈ ఏడు సమృద్ధిగా పంటలు పండాలి
- ప్రజల్లో నూతనోత్సాహం నిండాలి
- రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ సందర్భంగా ప్రజలందరికీ మేలు జరుగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు ఉగాది గొప్ప పర్వదిమనన్నారు. సమృద్ధిగా పంటలు పండేలా ప్రజలను దీవించాలని ప్రకృతి మాతను కేసీఆర్ ప్రార్థించారు. రైతులు తమ వ్యవసాయ పనులను ఉగాది నుంచి కొత్తగా ప్రారంభిస్తారని.. వ్యవసాయ నామ సంవత్సరంగా ఉగాది నిలుస్తుందని చెప్పారు.

ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. చెట్లు పచ్చగా చిగురిస్తూ.. ప్రకృతి మాత నూతనోత్సాహాన్ని సంతరించుకుంటుందని.. అదే నూతనోత్సాహం ప్రజల జీవితాల్లో నిండాలన్నారు. రైతన్నల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రరభుత్వాలు కార్యాచరణ చేపట్టాలన్నారు. ఉగాది పచ్చడిలాగే జీవితంలో షడ్రుచులను ఆస్వాదించాలన్నారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని బీఆర్ఎస్ అధినేత ఆకాంక్షించారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

**ఆదిలాబాద్ బ్యూరో మార్చి 29(ప్రజాక్షేత్రం):**

ఇచ్చోడ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈద్గాలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు, యువకులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ముస్లిం సాంప్రదాయం ప్రకారం టోపి, రుమాల్ కప్పారు. ఇఫ్తార్ కి దువా చేసి ముస్లిం సోదరులకు ఖజుర్ తినిపిస్తూ రోజా విరమింపజేశారు. మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అన్నారు. ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోరుకునేది బీఆర్ఎస్ పార్టీనే.

- అధికారం కోల్పోతే హైదరాబాద్‌కే పరిమితమైతరు.
- రచ్చపల్లి గెజిట్‌ను 9 నెలలుగా బయటకు రానియ్యలే.
- సింగరేణి చరిత్రలోనే కొత్త ప్యాకేజీలు ఇప్పించాం.
- కాంగ్రెస్ హాయాంలో అనేకగ్రామాలు పునరావాసానికి నోచుకోలే.
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.



**మంథని,పెద్దపల్లి,మార్చి29(ప్రజాక్షేత్రం):**గ్రామాల అభివృద్ధి ప్రజల బాగోగులు కోరుకునే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు.మంథని మండలంలో నూతనంగా ఏర్పాటైన ఆర్అండ్ఆర్ కాలనీ రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ ఫలించిన సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని రాజగృహాలో గ్రామమాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాదరావు,ఉపసర్పంచ్ సదానందం ఆధ్వర్యంలో గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోతాను ఎమ్మెల్యేగా సింగరేణి ప్రభావిత గ్రామమైన రచ్చపల్లికి పునరావాస కాలనీ ఏర్పాటు చేయించామన్నారు.గ్రామాన్ని పొందించి సస్యశ్యామలం చేసి అన్ని సౌకర్యాలు,వసతులతో గ్రామంగా గుర్తింపు తీసుకువచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు.ఈనాడు అధికారంలో ఉంటేనే కాంగ్రెసోళ్లు గ్రామాల్లో కనబడుతారని,అధికారం కోల్పోతే మంథని ఎమ్మెల్యే హైదరాబాద్‌కు పరిమితం అవుతాడని ఆయన విమర్శించారు.గ్రామ మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మిర్యాల ప్రసాద్‌రావు,మాజీ ఉపసర్పంచ్ సదానందంలు రచ్చపల్లికి గ్రామపంచాయతీ గెజిట్ కోసం ఎంతో శ్రమించారని,వారు పడిన కష్టానికి ఈనాడు ఫలితం దక్కిందన్నారు.అయితే గత 9నెలల క్రితమే రచ్చపల్లి గ్రామపంచాయతీగా గెజిట్ వచ్చినా బయటకు రాకుండా తొక్కిపెట్టారని ,అయినా గవర్నర్ వద్దకు వెళ్లి గెజిట్‌ను బయటకు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సింగరేణి ఓసీపీ విస్తరణలో అనేక ప్రబావిత గ్రామాలను సంస్థ స్వాధీనం చేసుకున్నా ఒక్క గ్రామానికి న్యాయం జరుగలేదని,సింగరెడ్డిపల్లి,పెద్దంపేట,మంగలిపల్లి వంటి గ్రామాల ప్రజలు పునరావాసానికి కూడా నోచుకోలేదన్నారు.కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత తాను ఎమ్మెల్యేగా రచ్చపల్లి,అక్కెపల్లి,లద్నాపూర్ గ్రామాలకు పునరావాస కాలనీలను ఏర్పాటు చేశామన్నారు,అంతేకాకుండా సింగరేణి చరిత్రలో లేని పథకాల అమలు చేశామన్నారు.ప్యాకేజీలు వర్తించని పిల్లలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించామని,స్టూడెంట్ , కూలీ,వివాహం అయిన ఆడబిడ్డలకు ప్యాకేజీలు ఇప్పించామని ఆయన గుర్తు చేశారు. ఓట్ల కోసం మాత్రమే కాంగ్రెసోళ్లు వస్తరని,డిల్లీ నుంచి గల్లీ వరకు చూస్తే కనుబడుతుందని ఆయన విమర్శించారు.రచ్చపల్లి గ్రామ ఏర్పాటులో ఏ కంట్రిబూషన్ లేని కాంగ్రెస్ నాయకులు ఈనాడు మేమే సిపాయిలమంటూ తిరుగుతున్నారని,తాము ఆలయాలు కట్టిస్తే కళ్యాణాలు,విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో కూర్చుంటామనడం విడ్డూరంగా ఉందన్నారు. సింగరేణి చరిత్రలో రచ్చపల్లి భూ నిర్వాసితులు గొప్ప ఫలితాలు పొందారని,ఈ గ్రామం సింగరేణి భూనిర్వాసితులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఈసందర్భంగా పేర్కొన్నారు.అనంతరం రచ్చపల్లి గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలు

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.**

**నర్సంపేట మార్చి 29(ప్రజాక్షేత్రం):** నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్ తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. మిమిక్రీ ఆర్టిస్ట్ బొమ్మ శ్రీనివాస్ మిమిక్రీతో ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇటుకాలపల్లి జెడ్పిఎస్ఎస్ పాఠశాల పీ.ఎం శ్రీ పథకంలో ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సారయ్య సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి పాఠశాల మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ పాఠశాలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఇరవై ఏండ్ల కిందట ప్రభుత్వ పాఠశాల వసతులతో పోల్చితే ప్రస్తుతం చాలా మెరుగైనట్లు తెలిపారు. అప్పట్లో సిబ్బంది కొరతతో ఒక టీచర్ రెండు సబ్జెక్ట్స్ చెప్పే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నిష్ణాతులైన బోధన సిబ్బంది ఉన్నట్లు గుర్తు చేశారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి పలు పథకాలతో పాఠశాల స్వరూపం మారిపోయిందన్నారు. తరగతి గదుల్లో నూతన బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సహా పలు మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్గు, శ్రీనివాస్, సున్నపు. కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హార్జ్య, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



## పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ద్విముఖ జయ మహాకాళి హోమం



**శంకర్ పల్లి మార్చి 29(ప్రజాక్షేత్రం):**శనివారం పాల్గుణ అమావాస్య సందర్భంగా శంకర్ పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంద గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో ద్విముఖ జయ మహాకాళి హోమం ఆలయ ధర్మాధికారి మాధవరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## బాధితుడిని పరామర్శించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరంకనకయ్య, మల్లిబాబు యాదవ్

**ఖమ్మం మార్చి 29 (ప్రజాక్షేత్రం):**ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తలకు బలమైన గాయాలు తగిలి మానస స్థితి కోల్పోవడంతో పాటు ఎడమ కాలు సగభాగం కోల్పోయిన కామేపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన శిరిడి సాయిబాబా మందిర పూజారి (అయ్యగారు)తాళ్లూరి జనార్ధన్ ను వారి స్వగృహంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పరామర్శించారు. అతనికి ఎలాంటి సహాయమైనా అందించగలమని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి మరియు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యువకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా లబ్ది చేకూరుతుందని, ఏప్రిల్ నెల 5 తారీకు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువకుల కు సంబంధిత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని, జూన్ నెలాఖరు నాటికి ఎంపిక కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా బేస్ మట్టం స్థాయిలో ఇండ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రతి ఒక్కరికి పారదర్శకంగా, రాజకీయాలు వర్గాలకతీతంగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, యలమద్ది నరసింహ రావు,దేరంగుల సీతారాములు, బత్తుల శ్రీను, బండి ఎల్లయ్య, రాయల రమణ మరియు తదితరులు పాల్గొన్నారు.



## చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలి.

- రాష్ట్ర ఐటి,పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు.
- మండల కేంద్రాలలో ప్రభుత్వ కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేలా స్థల ఎంపిక.
- ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా.
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు.

**మంథని,పెద్దపల్లి,మార్చి29(ప్రజాక్షేత్రం):** చట్టానికి లోబడి అధికారులంతా జవాబు దారి తనంతో పని చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.శనివారం మంత్రి శ్రీధర్ బాబు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి కమాన్ పూర్ మండలంలో 50 లక్షల డి.ఎం.ఎఫ్.టి నిధులతో వ్యయంతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే కార్యాలయాల నిర్మాణ పనులను ప్రజా ప్రభుత్వం చేపడుతుందని మంత్రి తెలిపారు.కమాన్ పూర్, రామగిరి మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం భవనం,మంథని డివిజన్ కేంద్రంలో సమీకృత అధికారుల సముదాయం,నూతన ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో మాత్రమే ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలకు ఉన్న సమస్యలను చట్ట ప్రకారం పరిష్కారానికి కృషి చేయాలని,అధికారులలో జవాబుదారితనం తీసుకుని రావడానికి చర్యలు చేపట్టామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధరణి వ్యవస్థ వల్ల జరిగిన నష్టాలను భూ భారతి చట్టంతో పూడ్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామని అన్నారు.చట్టానికి లోబడే మాత్రమే అధికారులంతా పని చేయాలని మంత్రి స్పష్టం చేశారు. మండల కేంద్రాలలో కూడా కార్యాలయాలు అంతా ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా అనువైన స్థలాలను ఎంపిక చేయాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.కమాన్ పూర్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కార్యాచరణ చేపడతామని,దీనికి ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మంత్రి కోరారు.షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు ప్రతిపాదనలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు.పాఠకుల కోసం ఆధునిక సౌకర్యాలతో గ్రంథాలయం నిర్మిస్తామని అందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి సూచించారు.ప్రభుత్వం కల్పించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రతి రోజూ కమాన్ పూర్ మండలంలో వేలాది మహిళలు వినియోగించు కుంటున్నారని అన్నారు.మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.రైతులకు 2 లక్షల రుణ మాఫీ,500 రూపాయల బోనస్ అందించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.ఉగాది నుండి రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేయనున్నామని అన్నారు.రైతులకు ఒక గింజ కూడా తాళ్ కట్ చేయకుండా మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు.ఉద్యమ సమయంలో కూడా కమాన్ పూర్ మండలానికి జూనియర్ కళాశాల,జే.ఎన్.టి.యూ ఇంజనీరింగ్ కళాశాల,హార్టికల్చర్ యూనివర్సిటీ,130/32 సబ్ స్టేషన్ వంటి అభివృద్ధి పనులు పూర్తి చేశామని అన్నారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా పని చేయడం జరుగుతుందని అన్నారు.రామగిరి మండలంలో 65 లక్షలతో చేపట్టిన తహసిల్దార్ భవన నిర్మాణ పనులకు,67 లక్షలతో చేపట్టిన కస్తూర్బా గాంధీ విద్యాలయానికి అప్రోచ్ రోడ్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు,మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం వద్ద 4.5 కోట్ల డి.ఎం.ఎఫ్.టి నిధులతో చేపట్టిన సమీకృత ప్రభుత్వ కార్యాలయాల సముదాయం నిర్మాణ పనులకు,30 లక్షలతో చేపట్టిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు రిన్నోవేషన్ పనులకు,35 లక్షలతో చేపట్టిన ముత్తారం కస్తూర్బా గాంధీ విద్యాలయ అభివృద్ధి పనులకు,80 లక్షలతో చేపట్టిన ముత్తారం మోడల్ స్కూల్ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,తహసీల్దార్లు,సంబంధిత అధికారులు,పలు మండలాల ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆర్జేసి విజయ పరంపర ను కొనసాగించండి.


- ఆర్జేసి విజయ పరంపర ను కొనసాగించండి.
- ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు:గుండాల కృష్ణ.
- ఘనంగా ఆర్జేసి డిగ్రీ ఫెయిర్ వెల్ డే వేడుకలు

**ఖమ్మం మార్చి 29 (ప్రజాక్షేత్రం):**ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల గత 25 సంవత్సరాలు గా కొనసాగిస్తున్న విజయాల పరంపరను ప్రస్తుత విద్యా సంవత్సరానికి చెందిన విద్యార్థులు కూడా కొనసాగించాలని కళాశాల చైర్మన్, ప్రముఖ విద్యావేత్త గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. కళాశాల డిగ్రీ202325 విద్యార్థుల ఫెయిర్ వెల్ పార్టీ వేడుకలు శనివారం కళాశాల ఆవరణ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించిందని తెలిపారు.తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అదేవిదంగా వరుసగా రెండు సంవత్సరాల పాటు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన ఘనత తమకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాపకులే కారణమన్నారు.విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు.పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో వారు, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎఎస్ లుగా,ఇతర ఉన్నత అధికారులు గా స్థిర పడ్డారని తెలిపారు.దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం విద్యా ర్థులు కూడా ఆ ఒరవడి ని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారీగా తయారు కావాలని సూచించారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, ఇంచార్జీ ఆంజనేయులు లతో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



## రైతుక్షేత్ర పదర్శన

తలకొండపల్లి, **మార్చి 29(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం సంగాయిపల్లి గ్రామంలో శనివారం నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కజొన్న విన్నర్ రైతుక్షేత్ర ప్రదర్శన విజయవంతమైంది. గ్రామానికి చెందిన రైతు రవీందర్ రెడ్డి పొలంలో విన్నర్ మొక్కజొన్న పంటపై వివిధ గ్రామాల రైతులకు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. కంపెనీ ప్రతినిధులు ఏఎస్ఎం నర్సింహులు, ఏంవో గిరిధర్ రెడ్డి, డిస్ట్రిబ్యుటర్స్ రామస్వామి గౌడ్, వెంకట్ రెడ్డి పాల్గొని, రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విన్నర్ ప్రత్యేకతలను రైతులకు వివరించామని పేర్కొన్నారు. వానాకాలం కాస్వ్యాల్ హైబ్రిడ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనుమానాలున్నాయ్ సీబీఐతో విచారణ చేపట్టాలి.

**బంట్వారం మార్చి 29(ప్రజాక్షేత్రం):**బంట్వారం మండల పరిధిలోని తోరుమామిడి గ్రామంలో క్రైస్తవ సంఘాలు,పాస్టర్ల,ఆధ్వర్యంలో శనివారం రోజు భారీ ర్యాలీ తీసి సమావేశం నిర్వహించారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల,మృతిపై అనుమానాలు ఉన్నాయని.. తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు సీబీఐతో విచారణ జరిపించాలని క్రైస్తవ సంఘాలు,పాస్టర్లు,డిమాండ్ చేశారు.క్రైస్తవ సంఘాల ప్రతినిధుల, సిరా పద్మారావు, పాస్టర్ భాస్కర్, పాల్గొని మాట్లాడారు. పాస్టర్ ప్రవీణ్ కేసును పోలీసులు తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. మతాలకు సంబంధించిన విషయాలపై చానల్స్ డిబేట్స్ పెట్టవద్దని కోరారు. సోషల్ మీడియాలు (డిబేట్స్) కారణంగానే ఈ ఘటన జరిగి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరపాలని క్రైస్తవులపై జరుగుతున్న దాడుల పట్ల రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిర్లక్ష వైఖరిని నిరసిస్తూ, వారు మాట్లాడారు. ఏపీ రాజమండ్రి సమీపంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల, హైదరాబాద్లో న్యాయవాది ఇజ్రాయిల్ను హత్య చేశారన్నారు. ఇటీవల కాలంలో క్రైస్తవులపై దాడులు పెరిగిపోయాయన్నారు. ఈ దాడుల వెనుక ఎవరున్నా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో క్రైస్తవ సంఘాల ప్రతినిధులు,పాస్టర్లు,గ్రామస్థులు, తదితరుల ఉన్నారు.




## సర్వసభ్య మరియు మండల అభివృద్ధి రివ్యూ సమావేశం నిర్వహించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**ఏలూరు జిల్లా,మార్చి 29 (ప్రజాక్షేత్రం):**కొయ్యలగూడెం మండలం ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహించిన సర్వ సభ సమావేశ కార్యక్రమం లో పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గారు పాల్గొని,అన్నీ డిపార్ట్మెంట్ వారితో సమీక్ష జరిపి వివరాలు తెలుసుకున్నారు.ఇంకా పెండింగ్ ఉన్న బిల్లు కానీ, ఎస్టిమేషన్స్ కానీ మాకు తెలియపరిస్తే వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి అవకాశం ఉంటుంది.ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అండదండలుగా ఉంటూ సమస్య పరిష్కారానికి ముందుంటుంది.కాబట్టి అధికారులు అందరూ నిత్యం మన నియోజకవర్గం,మన మండలం,మన పంచాయతీ,మన గ్రామం అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గంజి మాల రామారావు ,తాసిల్దార్, ఎంపీడీవో, జడ్పీటీసీలు,ఎంపీపీ, సర్పంచులుఅన్ని డిపార్ట్మెంట్ వారు,సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి.

- రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి
- మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు
- పార్టీకి చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించాలి
- యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్



**నర్సంపేట మార్చి 29(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్ మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యాయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కమిట్మెంట్ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం జీవితాన్ని దార పోసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయించితే కలత చెందకుండా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను ఏకతాటిపై నడిపించి లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్దిపాటి తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది. రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు నీతిమాలిన రాజకీయాలు చేస్తూ పదవుల కోసం జంపుజిలానిలుగా మరి టిఆర్ఎస్ పార్టీలో కిరాయిప్పులకు పాల్పడుతుంటే అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు 2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్నిరకాలుగా ఇబ్బందులకు గురి చేసిన నిఖర్సగా ఎదుర్కొంటూ కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచి చరిత్ర తిరిగరాశాడన్నారు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో రాజకీయ నిబద్ధతకు నిదర్శనం సీనియార్టీ సమర్థత అధికారంలో ఉన్న లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవిని కట్టబెట్టి కాంగ్రెస్ పార్టీ వీడకుండా టిఆర్ఎస్ పార్టీ ప్రలోభాలకు లొంగకుండా కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన నాటి త్యాగాన్ని గుర్తించి మంత్రి పదవి ఇచ్చి గౌరవించి కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన వారికి న్యాయం జరుగుతుందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి నాయకుడికి న్యాయం చేకూరుతుందనే నమ్మకాన్ని కల్పించడంతో పాటు పార్టీని నమ్ముకుని దశాబ్ద కాలంగా పార్టీ కోసం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు విజ్ఞప్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్, ఎన్ ఎస్ యు ఐ ఖానాపూర్ మండల్ వైస్ ప్రెసిడెంట్ నగరబోయిన మహేష్, బుధరావుపేట యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుకల మురళి, నాగరాజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రమ్మకుమారిస్ లో ఘనంగా ఉగాది సంబరాలు

**సీనియర్ జర్నలిస్టు, విశ్వచిత్రకళ ఎడిటర్ జగన్మోహన్ కు ఘన సన్మానం**

**విశాఖపట్నం,మార్చి 29(ప్రజాక్షేత్రం):**షడ్రుచులతో జీవిత పరమార్థం చెప్పే పండుగ ఉగాది అని ఏపీఈపీడీసీఎల్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ యం సింహాద్రి రాజు ఆకాంక్షించారు.ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశాఖపట్నంలోని స్థానిక సేవా కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం సీతమ్మధార ఏపీఎస్ఇబి పార్కు కమ్యూనిటీ హాల్లో శనివారం ఉగాది సంబరాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ఏపీఈపీడీసీఎల్ మాజీ చీఫ్ జనరల్ మేనేజర్ యం సింహాద్రి రాజు,విశాఖ సమాచారం దినపత్రిక అధినేత సూరంపూడి వీరభద్రరావు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు,కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీకె జోస్ హాజరై జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా షడ్రుచులతో జీవిత పరమార్థం చెప్పే పండుగ ఉగాది సింహాద్రి రాజు అన్నారు.విశాఖ సమాచారం అధినేత వీరభద్ర రావు మాట్లాడుతూ చైత్ర మాసంతో తెలుగు నెల మొదలవుతుందని తెలుగువారి మొదటిపండుగ ఉగాది అన్నారు.ఈ సందర్భంగా అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా బ్రహ్మకుమారీలు అన్ని పండుగలు జర్నలిస్టులతో కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. కన్సర్న్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీకె జోస్ మాట్లాడుతూ ఆధునిక మానవుడి జీవితానికి అన్ని వేళలా ఆయువు పోస్తున్న ప్రకృతి ప్రసాదించిన షడ్రుచుల సమ్మేళనమే ఉగాది అన్నారు.ప్రతి ఒక్కరు సమాజ సేవకు తమ శక్తి కొలది కృషిచేయాలని సూచించారు.భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు.బ్రహ్మకుమారీస్ ప్రతినిధి రామేశ్వరి అక్కయ్య మాట్లాడుతూ భగవంతుడు సర్వ శక్తివంతుడని వారు ఉంటేనే ఈ ప్రపంచం ఉంటుందని,ఎందుకంటే ఈ ప్రపంచంలో మంచితనం, దైవత్వం క్షీణించిన ప్రతిసారీ భావంతుని శక్తి వాటిని పునరిద్దుస్తుందన్నారు. ప్రపంచంలోని ప్రతి ఆత్మ కు తన ఆధ్యాత్మిక తేజస్సు ప్రసరింపజేసి శాంతి ,ప్రేమ,ఆనందాన్ని నింపుతారన్నారు.భగవంతుడు ఈ సృష్టి యొక్క ఆది బిందువుగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ జర్నలిస్టు,విశ్వచిత్రకళ ఎడిటర్ జగన్మోహన్ కు అతిథులు ఘనంగా సన్మానించారు.ప్రముఖ కొరియోగ్రాఫర్,సీనియర్ జర్నలిస్టు నాగరాజు పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. చిన్నారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.అనంతరం అతిథుల చేతుల మీదుగా జర్నలిస్టులకు మామిడి,బెల్లం, వేపపువ్వు తదితర వస్తువులతో కూడిన ఉగాది కిట్ లు అందచేశారు. కార్యక్రమంలో ఏపీఎస్ఈబీ కోలని వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ బ్రహ్మ కుమారి సత్యవతి అక్కయ్య,ఏపీఎస్ఈబీ కోలని వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కే సత్తిరాజు,పలువురు కాలనీ సభ్యులు,అధిక సంఖ్యలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.



## ఉగాది ఉషోదయం

పండగలలో ఆది.
యుగయుగాలుకు నాంది
మన తెలుగు వారి పండగ ఉగాది.
విశ్వం పుట్టుకకు బ్రహ్మ ముహూర్తం.
అపహరించిన వేదాలు లభించే క్షణం.
చైత్ర శుద్ధ పాడ్యమి పుణ్యదినం.
ఉగాది పండగ ఆవిర్భావ సమయం.
ఉట్టిపడుతోంది తెలుగు సాంప్రదాయం.
ఉగాది తొలి పేరంటం వసంత కాలం.
ముస్తాభవుతోంది పంచాంగ శ్రవణం.
రాశిఫలాలు తెలుసుకోవాలన్నదే
అందరి కుతూహలం.
ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం
తీపి చేదులు కష్టసుఖాల సంగ్రామం.
ధర్మానికి మంచి జరగాలన్నదే
భగవంతుని సంకల్పం.

శివ్వాం కిరణ్ కుమార్
ప్రధానోపాధ్యాయులు
డి. ఎ. వి. హైస్కూల్ సీలేరు
అల్లూరి సీతారామరాజు జిల్లా
ఫోన్ నెం. 6281445433



## ఉగాదినాడు 6 రుచుల పచ్చడి ఎందుకు తింటారు..

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):**తెలుగువారు జరుపుకునే ప్రతి పండగకు ప్రత్యేక ఆచారాలు, సాంప్రదాయాలు ఉన్నాయి. అలాగే ఉగాది నాడు తయారుచేసుకునే ఉగాది పచ్చడికి ఒక విశిష్టత ఉంది. వేపపువ్వు, ఉప్పు, కారం, తీపి, పులుపు, చేదు కలగలపి తయారుచేసే ఈ పచ్చడి రుచి మనిషి జీవితంలో ఎదురయ్యే సుఖ దు:ఖాల మేలు కలయికను మాత్రమే సూచించదు. వసంతకాలం మొదలయ్యే తొలినాడు మొట్టమొదట దీన్ని తింటే.. ఇందులోని పదార్థాలు రాబోయే రోజుల్లో వచ్చే వాతావరణ మార్పుల నుంచి మన శరీరాన్ని కాపాడుతుందంట. ఉగాది పచ్చడిలో వాడే ఒక్కో పదార్థానికి కొన్ని ప్రత్యేక గుణాలున్నాయి. దీన్ని కొంచెం తిన్నా అమృతంలా అమోఘంగా పనిచేస్తుందని ఆయుర్వేద శాస్త్రం చెబుతోంది.



**తీపి**

బెల్లంలోని తీపి తిన్నప్పుడు మానసిక ఉల్లాసం కలుగుతుంది. ఇది శరీరంలో కణాలు నశించకుండా కొత్త కణాల వృద్ధికి తోడ్పడుతుంది. వాత, పిత్త దోషాలను హరించి ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. అలాగే జీవితంలో అనుభవమయ్యే సంతోషాలకూ, ఆనందానికి, సంతృప్తికీ తీపి సంకేతం.

**పులుపు**

చింతపండు పులుపులోని ఆమ్లతత్వం జీర్ణక్రియ సాఫీగా జరిగేలా చేసి ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడుతుంది. ఈ రుచి ఎక్కువ, తక్కువ కాకుండా మితంగా తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇది జీవితంలో కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలని మనకు బోధిస్తుంది. జీవితంలో పరిస్థితులకు అనుగుణంగా నేర్పుగా ముందుకుసాగాలని చెబుతుంది.

**ఉప్పు**

ఉప్పు లేకపోతే దేన్నీ తినలేం. ఆకలి, జీర్ణశక్తిని పెంపొందించే లవణాన్ని ప్రతిఒక్కరూ తప్పక తీసుకోవాలి. ఇది ఎక్కువైనా, తక్కువైనా నష్టమే. ఉప్పు లేకుంటే జీవితం కూడా చప్ప చప్పగా రుచి లేకుండా ఉంటుంది. జీవితంలో ఏ భావోద్వేగం కలిగినా తట్టుకుని నిలబడాలని ఈ రుచి తెలుపుతుంది.

**వగరు**

వగరు ఆటుపోట్లకు సూచిక. రుచి నచ్చినా నచ్చకపోయినా దీన్ని తప్పక స్వీకరించి ముందుకు సాగాలని దీనర్థం. మామిడికాయల్లోని చెమట అధికంగా పట్టకుండా, శరీరం దృఢంగా ఉండేలా చూస్తుంది. గాయాలు త్వరగా మానడానికి వగరు తోడ్పడుతుంది.

**కారం**


ఉగాది పచ్చడిలో కారం కోసం మిరియాలు, లేదా పచ్చిమిరపకాయలు వాడతారు. ఇది శరీరంలో రోగనిరోధకశక్తిని, వేడిని పెంచి ఉత్తేజాన్ని నింపుతుంది. స్కిన్ ఇన్ఫెక్షన్స్ రావు. చెమట ఎక్కువగా పట్టి బరువు తగ్గడానికి సాయపడుతుంది. ఎక్కువగా తింటే కోపం, కడుపులో మంట పెరిగి శరీరం బలహీనమవుతుంది. కష్టనష్టాలకు ఉదాహరణగా కారాన్ని చూపిస్తారు.

**చేదు**

ఉగాది పచ్చడిలో చేదు ప్రత్యేకంగా ఉంటుంది. చేదు అంటే మన జీవితంలో ఎదురయ్యే కష్టాలు, ఇబ్బందులు, అసంతృప్తి వంటి అనేక చేదు అనుభూతులను సూచిస్తుంది. ఇలా ఉగాది పచ్చడిలో ప్రతీ రుచి కూడా మన జీవితానికి సంబంధించిన ఉద్దేశాన్ని తెలియజేస్తుంది.

## బాలు కత్తుల కు ప్రోత్సాహక బహుమతి పురస్కారం

నారాయణపురం,మార్చి 29(ప్రజాక్షేత్రం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని లింగ వారి గూడెం గ్రామానికి చెందిన బాలు కత్తుల కు ప్రోత్సాహక బహుమతి పురస్కారం అందజేయడం జరిగింది.అక్షర కళాభారతి సాహిత్య సాంస్కృతిక సంస్థ చౌటుప్పల్ వారు 31 వ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు పురస్కరించుకొని ఉగాది కవి సమ్మేళనంలో భాగంగా నేల తల్లిని కాపాడుదాం అనే అంశం పైన రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహించడం జరిగింది.అందులో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన అలిసేరి గోవర్ధన్ వాయిస్ ఛాన్సలర్ రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం త్రిబుల్ ఐటీ బాసర చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి పురస్కారం లింగ వారి గూడెం గ్రామానికి చెందిన బాలు కత్తులను మెమెంటో సర్టిఫికెట్ శాల్వాతో ఘనంగా సత్కరించారు.



## తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టడానికి పుట్టింది తెలుగు దేశం పార్టీ

**తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్**

**విశాఖపట్నం,మార్చి 29(ప్రజాక్షేత్రం):**తెలుగు దేశం పార్టీ ప్రజల పార్టీ అని ఆ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం ఎవరి తరం కూడా కాదని తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శనివారం ఉదయం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2010లో పార్టీని పెట్టి 2019లో అధికారంలోకి వచ్చారన్నారు. అంటే దాదాపు తొమ్మిదేళ్ల పాటు తర్వాత అధికారం వచ్చిందన్నారు.కానీ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి ప్రపంచ రికార్డు సాధించారన్నారు.తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న నందమూరి తారక రామారావు ప్రేరణతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మూలస్థంభాలు గా నిలిచి 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సాగనంపి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేసి తెలుగువారి పౌరుషం చాటి చెప్పారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోడేపూడి దొరబాబు,మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్,టిడిపి 14 వ వార్డు అధ్యక్షుడు పి.వి.వసంతరావు,లాడి కిషోర్ కుమార్,బి.దన్వి, ఈ.సత్తిబాబు, దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**వలిగొండ,మార్చి 29(ప్రజాక్షేత్రం):**భువనగిరి జిల్లా,వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డి గూడెం గ్రామంలో శనివారం రోజున, గ్రామ ప్రజల చేత శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దంతూరి పరమేష్, ఉపాధ్యక్షులుగా ఫకీరు అనంతరెడ్డి,రాపోలు రవికుమార్ ప్రధాన కార్యదర్శి కోనపురి శ్రీశైలం,సహాయ కార్యదర్శిగా రాపోలు గోపి ,కోశాధికారిగా బాలగోని మధు,ప్రచార కార్యదర్శిగా రావుల చంద్ర రెడ్డి,కార్యవర్గ సభ్యులుగా నారి సత్తయ్య, బ్రహ్మాచారి, శ్యామల,పాపయలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు గ్రామ ప్రజల సహకారంతో రాబోయే శ్రీరామనవమిని ఘనంగా నిర్వహిస్తామని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కొమురెల్లి సంజీవరెడ్డి,బంధారపు లింగస్వామి,దంతూరి సత్తయ్య,దంతూరి యాదయ్య,కూనపురి స్వామి,రాపోలు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వైపు ఎన్డీయే సర్కారు మొగ్గు

- **తాజాగా ఇదే అంశంపై సదస్సుకు హాజరైన వెంకయ్యనాయుడు**
- **ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారని వెల్లడి**
- **దాంతో అసెంబ్లీ ఎన్నికల సమయాలు మారిపోయాయని వివరణ**
- **అంతకుముందు 1967 వరకు జమిలి ఎన్నికలు జరిగాయన్న వెంకయ్య**

**విజయవాడ మార్చి 29(ప్రజాక్షేత్రం):** పార్టీల ఫిరాయింపులపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు వారి అజెండా ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు కేవలం కొంతమంది నాయకుల పేర్లతో వెళ్తున్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని చెప్పేవాళ్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు పార్టీలు మారడం బాగా అలవాటుగా మారిందన్నారు. పార్టీ ఫిరాయింపులు అనేవి ప్రజాస్వామ్య విరుద్ధం.. ఇటీవల మంచినీళ్లు తాగినంత ఈజీగా పార్టీ మారిపోతున్నారని వెంకయ్యనాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు.

**ఆ చట్టం తేవాలి..**

ఆ పార్టీలో వారు ఇటు.. ఈ పార్టీలో వారు అటు.. రావడం పరిపాటిగా మారిందని వెంకయ్యనాయుడు హాట్ కామెంట్స్ చేశారు. పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తూ... చట్టం తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో లొసుగులు ఉండటంతో.. వాటిని చూసుకుని మారిపోతున్నారని విమర్శించారు. పార్టీ మారినా పదవులు తీసుకోకుండా ఉంటే... అది ఉల్లంఘన కింద రాదంట అని చెప్పారు. ఎంతమంది పార్టీలు మారినా... ఆ పదవికి రాజీనామా చేయాలనే విధంగా చట్టం చేయాలని అన్నారు. పార్టీ ఫిరాయింపులను నిరోధించేలా చట్టం అమలు చేస్తేనే.. పార్టీలు మారే విధానం పోతుందని వెంకయ్యనాయుడు చెప్పారు.

**ప్రజల ఆలోచన మారాలి..**

'ప్రజల ఆలోచన విధానంపైనా వెంకయ్యనాయుడు వ్యంగోక్తులు చేశారు. సెలెక్షన్, కలెక్షన్, ఎలెక్షన్ అనే విధానం వల్ల దేశానికి, ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు అది ఫ్రీ, ఇది ఫ్రీ అని అధికారం కోసం ప్రజలను మాయ చేస్తున్నారు. ఉచితంగా ఇస్తామంటే ఎవరూ కాదనరు.. రాజకీయ పార్టీల నేతలు అందుకే ఉచిత హామీలు ఇస్తున్నారు. క్యారెక్టర్, క్యాలిబర్, కెపాసిటీ, కాండాక్టు ఉన్న వారినే ప్రజలు ఎన్నుకోవాలి. కానీ ప్రజలు కూడా క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ.. చూడటం విచారకరం. ఆ నాలుగు సీలు పోయి.. ఈసీలనే ఇప్పుడు చూస్తున్నారు. కులం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రయోజనం పొందిన వారు కూడా ఉన్నారు. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి.. తాత్కాలికంగా ఇచ్చేవాటిని నిలిపివేయాలి. ప్రజలు కూడా ఉచితాలకు ఆశపడి.. మీ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయొద్దు' అని వెంకయ్యనాయుడు హితవు పలికారు.

**పెట్టిన పెట్టుబడి రాబడుతారు..**

'ప్రజల్లో వచ్చిన మార్పును గమనించి రాజకీయ పార్టీలు నడుచు



కోవాలి. ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే రూ. 20 నుంచి రూ. 30 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అంత డబ్బు పెట్టుబడి పెడితే.. వాటిని రాబట్టుకునేందుకే చూస్తారు. మన భవిష్యత్‌కు మనం ఓటు వేస్తున్నామనేది ప్రజలు ఆలోచన చేయాలి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రూ. 55వేల కోట్లు ఖర్చుగా అంచనా వేశారు. 2024 ఎన్నికల్లో రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు అయినట్లు నిర్ధారించారు. ఇంటింటికీ పోయి రాజకీయ నాయకులు ఏం చేస్తారో తెలుసుగా.. అవి లెక్కేస్తే.. చెప్పక్కర్లేదు. అందుకే ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు ఖర్చు తగ్గుతుంది. రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ దీనిపై అధ్యయనం చేసింది. టెక్నాలజీ పెరిగింది కాబట్టి... ఎన్నిక నిర్వహించడం ఇంకా సులువు అవుతుంది. ఒకే దేశం ఒకే ఎన్నికను అందరూ సమర్థించడం ద్వారా దేశాభివృద్ధికి సహకారం అందించాలి' అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు

## పేద ముస్లింలకు మణికంఠ గౌడ్ చేయూత

**వెయ్యి మందికి సరుకుల కిట్లు పంపిణీ**

**మేడ్చల్,మార్చి 29 (ప్రజాక్షేత్రం):** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపల్ 6 వ వార్డు మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ వెయ్యి మందికి రంజాన్ కు సంబంధించిన కిట్లను పంపిణీ చేశారు. 5 కిలోల బియ్యం, చక్కెర, సేమియా, ఆయిల్, డాల్డా, కాజూర్, డ్రై ఫ్రూట్స్, కందిపప్పు, నెయ్యి, శనగపప్పులతో కూడిన కిట్టును ముస్లిం సోదరులకు అందజేశారు. గిర్మాపూర్, రాయిలాపూర్, అత్వెల్లి, కిష్టాపూర్ , పూడూరు మేడ్చల్ కు చెందిన ముస్లిం సోదరులకు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోనే పేద ముస్లిం సోదరులకు ఈ సరుకులను అందజేసినట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్కరూ రంజాన్ ను సంతోషాల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. గతంలో కూడా మేడ్చల్ మాజీ సర్పంచ్ అయిన చిలక రాజు పేదలకు అండగా ఉండేవారిని, పండుగలు ఏవైనా పేదలకు సహాయం చేసే చిలక రాజు బాటలోనే ప్రస్తుతం ఆయన కుమారుడు మాజీ కౌన్సిలర్ రామన్న గారి మణికంఠ గౌడ్ నడుచుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మైనారిటీ ప్రెసిడెంటు పాషా, కాంగ్రెస్ సేవాదళ్ ప్రెసిడెంట్ రఫిక్, ఇనాయిన్, అంజత్, ఆరిఫ్, ఖాన్, అష్రఫ్, అజ్మత్, రఫిక్, మోనార్క్ మరియు టీం మణికంఠ సభ్యులు పాల్గొన్నారు.



## ఆశ ఆసుపత్రి ఎదుట ధూంధాం నిర్వహిస్తాం

- **ఆసుపత్రిలో జరిగే అన్యాయాలపై గళమెత్తుతం.**
- **అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సూరిబాబు.**




**నిజామాబాద్,మార్చి 29(ప్రజాక్షేత్రం):** ఆశ ఆసుపత్రి వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి జర్నలిస్టుకు బెదిరించడం, రోగుల పట్ల దురుసుగా ప్రవర్తించే విధానంపై ఆసుపత్రి ఎదుట అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ధూంధాం నిర్వహిస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సూరిబాబు చెప్పారు.ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. రోగుల పక్షాన చికిత్స పొందిన వారికి కొంత ఫీజు తగ్గించమని కోరిన జర్నలిస్టుపై వైద్యుడు చంద్రశేఖర్ రెడ్డి అకారణంగా దూషించి, బెదిరించడం మంచి పద్ధతి కాదన్నారు. ఇది వైద్య వృత్తికే అవమానకరమన్నారు. ఇలాంటి సంఘటనలు ఆర్మూర్ పట్టణంలో ఏనాడు జరగలేదని,ఆశ ఆసుపత్రిలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు. చికిత్స కోసం పేద మధ్యతరగతి ప్రజలు ఆస్పత్రికి వస్తే ఇష్టం వచ్చిన రీతిలో బిల్లులు వేస్తూ దోపిడీ చేస్తున్నారన్నారు.బిల్లుల విషయం ప్రశ్నించిన,చికిత్స ఏవిధంగా చేశారని అడిగిన ఆశ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. కాబట్టి అరుణోదయ కళాకారుల బృందంతో ఆశ ఆసుపత్రి ఎదుట ధూంధాం నిర్వహిస్తామన్నారు.ఈ ధూంధాంలో ప్రైవేట్ ఆస్పత్రులలో జరిగే దోపిడి విధానం,ఫీజుల రూపంలో రక్తం పిలుస్తున్న విషయాలపై ఆటపాటల రూపంలో జనానికి వివరిస్తామన్నారు. అంతకుముందు జిల్లా అధ్యక్షుడు సూరిబాబు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యులు చేస్తున్న దోపిడీపై పాట పాడారు.


## పది పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్స్

**నాంపల్లి,మార్చి 29(ప్రజాక్షేత్రం):** నాంపల్లిలోని ఆదర్శ పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్ లో పది పరీక్షల కేంద్రాన్ని శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందం తనిఖీ చేసింది.పరీక్ష సెంటర్లో దాదాపు 45నిమిషాల పాటు పరీక్షల పనితీరును పరిశీలించారు.ఈరోజు బయలాజికల్ సైన్స్ పరీక్షకు 99.09 శాతం విద్యార్థులు హాజరైనట్లు నాంపల్లి మండల విద్యాధికారి కే. మల్లికార్జునరావు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలలో మన పిల్లలను చేర్చాలి:జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

- **స్వయం ఉపాధి పథకాల అమలులో ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు.**
- **ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్య వైద్య సేవలు.**
- **ఎస్సీ ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు.**



**కొండాపూర్,మార్చి 29 (ప్రజాక్షేత్రం):** మన పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చేలా చర్యలు తీసుకోవాలని, బడిబాట కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సహకరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు.శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశమందిరంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్రాంతి వల్లూరు అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు,కమిటీ సభ్యులు, పాల్గొని జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలు,వాటి అమలు తీరును సమీక్షించారు. సామాజిక న్యాయం & హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల, గిరిజన & దళిత వర్గాల అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై చర్చించారు.ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం (ఎస్సీ,ఎస్టీ పి ఓ ఏ యాక్ట్) అమలు & కేసుల పరిశీలన, కులవృత్తుల అభివృద్ధి,ఆర్థిక సహాయ పథకాల పురోగతి, విద్య,ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల నిర్వహణపై సమీక్ష జరిపారు.ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం,హక్కుల పరిరక్షణ,వెనుకబడిన తరగతుల,గిరిజన,దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలలో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ పరంగా కల్పిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ వివరించారు.ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు,స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ , అమలులో సాంకేతిక సమస్యలు,ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ,అక్రమ ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్ష. అంగన్వాడీ కేంద్రాల పనితీరు,పిల్లల ఆరోగ్య సంరక్షణ,తనిఖీలు నిర్వహించాలని అన్నారు.ఎస్సీ,ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు,బాధితులకు ప్రభుత్వ పరంగా సహాయం, పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ,విచారణలో పారదర్శకత,నిరపాయంగా బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు . ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరెడ్డి , జిల్లా సాంఘికసంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి , జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్,ఆర్డీఓలు,డిస్పీలు , జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ప్రజల వద్ద నుండి దరఖాస్థులు స్వీకరిస్తున్న బీజేపీ నాయకులు



**నారాయణపురం,మార్చి 29 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దరఖాస్తుల సేకరణ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరైన బిజెపి మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు ₹2500/ రూపాయలు,వృద్ధులకు ఆసరా పింఛన్ ₹4000/ రూపాయలు ఇస్తానని బూటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేసాడని,ఆ యొక్క పథకాలను వెంటనే అమలు చేయాలని కంకణాలగూడెం (శేరిగూడెం)గ్రామంలో ప్రజల తరపున భారతీయ జనతా పార్టీ దరఖాస్తులు స్వీకరిస్తున్నామని దానికి ప్రజల తరపునుండి అనూహ్య స్పందన ఉందని,ఈరోజు మేము తీసుకున్న దరఖాస్తులను ప్రజల తరపున మండల తహసీల్దార్ కి మరియు జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ సంస్థాన్ నారాయణపురం మండల శాఖ ఆధ్వర్యంలో అందజేయడం జరుగుతుందని ఆ రోజు ప్రతి గ్రామం నుండి ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన అన్నారు. బీజేపీ చేస్తున్న ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చి, కాంగ్రెస్ పార్టీ మీద ప్రజాగ్రహం పెరుగుతుందని గ్రహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు మేలు చేకూర్చే ఈ కార్యక్రమం తీసుకున్న బిజెపి కార్యక్రమాలను నిలిపివేయాలని కుట్రకు పాల్పడుతున్నారని అంతేకాకుండా ఈ రాష్ట్ర ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారంటీలలో అమలు కానీ ఇతర అనేక పథకాలు రైతుల సమస్యలు నిరుద్యోగుల సమస్యలు విద్యార్థుల సమస్యల పట్ల భారతీయ జనతా పార్టీ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు భాస్కర నరసింహ గౌడ్,వంగరి రఘు,శేరిగూడెం బూత్ అధ్యక్షులు ఏనాల తిరుమలల్ రెడ్డి బద్దం వెంకటరెడ్డి,ఓర్సు విజయ్,ఎలిజాల శీను,భూసా శీను,గుండె మల్లేష్ యాదవ్,గూడూరు మంజునాథ్ రెడ్డి,శివ,సింగం నాగరాజు,వర్ధం రాజు యాదవ్, గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.


## లబ్ధిదారునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన మాజీ కౌన్సిలర్

**చౌటుప్పల్,మార్చి 29(ప్రజాక్షేత్రం):**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 14వ వార్డ్ లో గల వేలకుర్తి గోవింద్ చారి కి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 42500/ వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ కౌన్సిలర్ సందగాళ్ళ విజయ సతీష్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తండా లక్ష్మమ్మ,సప్పిడి యాదమ్మ, విజయ,ధనమ్మ,సరిత,రేణుక, ఝాన్సీ,పారిజాతం,మమత, అండాలు,శాంతి తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం



**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):** హైదరాబాద్ నగరం గుడి మల్కాపూర్‌లో కాల్పులు కలకలం సృష్టించాయి, గుడిమల్కాపూర్ లోని కింగ్స్ ప్యాలెస్‌లో ఆనం మీర్జా ఎక్స్పో జరుగుతున్న , ప్రదర్శనలో ఇద్దరు దుకాణదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలోనే వారిలో ఒక దుకాణదారుడు గాలిలో కాల్పులు జరపడంతో అక్కడున్న వారిలో భయాందోళనకు గురయ్యారు. కాల్పుల శబ్దంతో సందడి నెలకొనగా, ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు గాలిలో కాల్పులు జరిపిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారణ ప్రారంభించారు. ఎక్స్పో నిర్వాహకులు, ప్రత్యక్ష సాక్షుల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఎక్స్పో ప్రాంతంలో భద్రతను పెంచినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనతో ఎక్స్పోకు వచ్చిన ప్రజల్లో ఆందోళన నెలకొంది. అయితే, పోలీసులు వెంటనే స్పందించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చిందని అక్కడి స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై ఇంకా వివరాలు అందుబాటులోకి రావాల్సి ఉంది.

## హిందూ, ముస్లీంలు సోదరభావంతో ఉండాలి:జగ్గారెడ్డి



**సంగారెడ్డి మార్చి 29(ప్రజాక్షేత్రం):** హిందూ, ముస్లిం మత సామరస్యం తో, సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని మిలాద్ గ్రౌండ్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా ఉదయం నుంచి ఉపవాసమున్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపావాస దీక్షలను విరమింపజేశారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... మత సామరస్యంగా అందరూ కలిసి ఉండాలని సూచించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ ను హిందూ, ముస్లీంలు కలిసి మెలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తోపాజీ అనంతకిషన్, కూన సంతోష్, షఫీ, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో కాసిగూడెం లో ఇఫ్తార్ విందు



**నారాయణపురం,మార్చి 29(ప్రజాక్షేత్రం):** సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కేంద్రంలో జనగాం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కాషిగూడెం లోని మజీద్ ఏ తఖ్వా మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు.అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు.సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ప్రభుత్వ పరంగా మొదటిసారిగా దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,మండల నాయకులు బైకని సైదులు యాదవ్,తుర్క కాష కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,గడ్డం అంజయ్య,మాజీ వార్డు సభ్యులు తండా యాదయ్య,బెల్లంకొండ నర్సింహ,మంచాల ఐలయ్య,ఏర్పులా సాయి,బొంగు బుచ్చయ్య,లోడే పక్కిరా,ముస్లీం మైనారిటీ నాయకులు చాంద్ సాబ్, నజీర్,కరీం సాబ్,అజీమ్,షరీఫ్,రహీమ్, సలీం మున్నా హైమత్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తిదారుల ఆధ్వర్యంలో ఉద్యమం



**వలిగొండ,మార్చి 29(ప్రజాక్షేత్రం):** భువనగిరి తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో బోలగాని జయరాములు అధ్యక్షతన జరిగిన బిసి బడ్జెట్ సమరించాలని 25 వేల కోట్లకు పెంచాలని వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.కన్వీనర్ పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీసీ డిక్లరేషన్ పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చి ఆరు నెలల్లో పై చేస్తామని ఏడాది పూర్తయిన అమలు చేయలేదు అన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమనీ గాలికి వదిలేశారు, చేనేత కార్మికులకు వృత్తుల అందరికీ పెన్షన్లు పెంచుతామని పెంచలేదు,ఇచ్చిన హామీలను అమలు చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని ఆశయ్యపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు, మాజీ జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు,గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు నరసింహ,రాజు,వెంకటేష్, గాజుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ ఆసుపత్రిని వైద్యశాఖ అధికారులు సీజ్ చేయాలి

- **బేషరతుగా జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలి.**
- **ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి.**




**ఆర్మూర్,మార్చి 29(ప్రజాక్షేత్రం):** ప్రాణాలు కాపాడాల్సిన వైద్య వృత్తిలో ఉండి,జర్నలిస్టు పట్ల దౌర్జన్యంగా,దుష్ప్రవర్తనగా వ్యవహరించిన ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు అరుణ జ్యోతి డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ భవన్ లో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు.ఇతరులు ఆస్పత్రిలో చేరి వైద్య ఫీజు తగ్గింపు విషయం అడిగితే,గతంలో వార్త కథనాలు వ్రాసారనే నెపంతో జర్నలిస్టును దూషించడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు.వివిధ గ్రామాల నుండి హాస్పిటల్ లో చేరిన బాధితులకు అన్యాయం చేయడం,దాడులకు పాల్పడటం ఆశా హాస్పిటల్ కు పరిపాటిగా మారిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు పనిచేసే సిబ్బందిని కేసులకు,ఫిర్యాదులకు వాడుకోవడం మంచి పద్ధతి కాదన్నారు.జిల్లా వైద్యశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆశ హాస్పిటల్ ను సీజ్ చేయాలన్నారు.ఆశ హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్ బేషరతుగా దుర్భాషలాడిన మాటలను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. లేనియెడల ఉత్తర రాష్ట్ర తెలంగాణ పార్టీ తరఫున హాస్పిటల్ ముందర నిరసన చేసి హాస్పిటల్ సీజ్ చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రం రాకేష్,జిల్లా ఉపాధ్యక్షుడు వేంపల్లి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యదర్శి బాగాయి శ్రీనివాస్,మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్,మండల మైనారిటీ అధ్యక్షుడు ఎండి మహబూబ్, పార్టీ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ ప్రాథమిక విద్యకు
# నిధులు కేటాయించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారికి**
**పీఆర్టీయూ వినతి పత్రం**

**ప్రజా క్షేత్రం నంగునూరు మార్చి 29:** ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య కోసం నిధులు కేటాయించాలని పిఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, అదరాసుపల్లి శశిధర శర్మ కోరారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి నాణ్యమైన విద్య అందించడానికి ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్య ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ పేరున చిన్నారి పిల్లలను గ్రామాల నుంచి పదుల కిలోమీటర్ల దూరం తరలిస్తున్నారని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ పూర్వ ప్రాథమిక విద్యకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తే తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తారని చెప్పారు. దీనివల్ల చిన్నారులకు రక్షణ కూడా లభిస్తుందన్నారు. జిల్లాలో ఇటీవల కొన్ని ప్రాథమిక పాఠశాలలకు మాత్రమే ప్రీ ప్రైమరీ గ్రాంట్ మంజూరు అయిందని, సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీ ప్రైమరీ సెక్షన్ ఉండే విధంగా నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని పాఠశాలలు, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు 2025 ఏప్రిల్ వరకు నిధులు కేటాయించి మంజూరు చేయాలని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామాజిక ఆర్థిక సమగ్ర సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని కోరారు. గత ఏడాది పదవ తరగతి మూల్యాంకన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందికి వెంటనే పారితోషికం జమ అయ్యేట్లు చూడాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో జరిగిన పనులకు త్వరితగతిన రికార్డులు పూర్తి చేసి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# "విశ్వావసు"లో విజయాలు సిద్ధించాలి

- జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు..
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**ప్రజా క్షేత్రం సిద్దిపేట మార్చి 29:** తెలుగు నూతన సంవత్సరాది శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వ దినం సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరిశ్ రావు సిద్దిపేట జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో, సుఖ సంతోషాల మధ్య అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.. ఈ ఉగాది పచ్చడిలాగే మీ జీవితం షడ్రుచుల సంగమంగా మారాలని కోరుతూ, ఈ ఉగాది మీ కష్టాలకు ముగింపు మీ విజయాలకు ఆరంభం కావాలని కోరుకుంటూన్నారు.తెలుగు వారి సంప్రదాయాలకు ప్రతిరూపమైన ఉగాది సందర్భంగా శ్రీ విశ్వా వసు నా విశ్వం అంత ఆనందం తో విరిజిల్లాలని ఆకాంక్షించారు.విశ్వా వసు అంటే విశ్వాసం, నమ్మకమని అదిశగా ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని ప్రభుత్వాలు నిలుపుకోవాలన్నారు.. ఈ సంవత్సరం అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని తెలిపారు. గత పదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతమైన ప్రగతి సాదించి పురోగమనంలోకి వచ్చింది.. ఈ పదిహేను నెలల్లో ప్రజా సంక్షేమ రాష్ట్ర అభివృద్ధి పేరు ప్రతిష్ట లు తిరుగోమానం లోకి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కెసిఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తో ఈ మండు టెండల్లో చెరువులు, చెక్ డ్యామ్ లు మత్తళ్లు దుంకుతున్నాయని.. కొంత ఈ ప్రభుత్వ నిర్లక్ష్యం ధోరణి తో క సాగు నీటి ఇబ్బందులు తలెత్తి రైతులు ఆందోళన చెందుతున్నరన్నారు...ఈ యేటా వర్షాలు సమృద్ధిగా కురువాలని, రైతులు ఆనందంతో పాడి పంటలతో వర్ధిల్లాలన్నారు. అన్నింటా శుభం జరగాలనీ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కొత్త సంవత్సర పర్వదినం అందరి కుటుంబాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకున్నారు..



## అనారోగ్యంతో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడి తండ్రి మృతి

**నివాళులు అర్పించిన**
**మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్**

**ప్రజా క్షేత్రం,నంగునూరు:** మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమి రెడ్డి తండ్రి ఎడ్ల మల్లారెడ్డి కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. ఎడ్ల సోమిరెడ్డి స్వగ్రామమైన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమల్యాల పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో అంత్యక్రియలు శనివారం జరిగాయి. మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, సిద్దిపేట మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేర్గు రాజనర్సు, రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు వేముల వెంకట రెడ్డి, పాల సాయిరాం, పోచబోయిన శ్రీహరి యాదవ్, రాగుల సారయ్య, దువ్వల మల్లయ్య, పీ ఏ సీ ఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్, మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగం గౌడ్, నాయకులు కూతురు రాజిరెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎడ్ల సోమిరెడ్డిని పరామర్శించి అతని తండ్రి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.



## బహిరంగ ప్రదేశాలలో మద్యపానం నేరం

**ప్రజా క్షేత్రం, మంచిర్యాల పొలిటికల్ బ్యూరో:** బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చట్ట రీత్యా నేరమని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, గత వారం రోజులుగా మందమర్రి, కాశిపేట, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 42 డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ మద్యపానం కేసుల్లో చిక్కుకున్న వారికి శనివారం మందమర్రి పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారికి మద్యపానం వల్ల వ్యక్తిగతంగా మరియు సమాజానికి కలిగే నష్టాలను వివరించారు. ఈ సందర్భంగా సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని, ఇది ప్రాణాపాయకరమైన ప్రమాదాలకు దారితీయవచ్చని హెచ్చరించారు. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతూ, ప్రాణనష్టం లేదా తీవ్రమైన గాయాలు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాశిపేట ఎస్సై ప్రవీణ్, మందమర్రి ఎస్సై రాజశేఖర్, అదనపు ఎస్ఐ ఎన్. శ్రీనివాస్, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## బ్రాహ్మణ పరిషత్ లో నేడే "ఉగాది ఉత్సవం"

- విశ్వావసు నామ పంచాంగ శ్రవణం..
- ఉగాది కవి సమ్మే ళనం
- కవులకు, కవయిత్రులకు ప్రముఖలకు సన్మానం..
- హాజరు కానున్న మాజీమంత్రి హరీష్ రావు
- సిద్దిపేట ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చిన నిర్వహణ కమిటీ సభ్యులు

**ప్రజా క్షేత్రం సిద్దిపేట మార్చి 29:** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం పురస్కరించుకొని సిద్దిపేట పట్టణం కోటిలింగాలగుడి వెనక ఉన్న బ్రాహ్మణ పరిషత్ సంక్షేమ సదనం భవనం లో "ఉగాది ఉత్సవం "జరుగుతుందని ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో వేలేటి రాధాకృష్ణ శర్మ, మంగు హరి హరావు మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి వర్యులు, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిధిగా హాజరు అవుతారని తెలిపారు. 4:30కి బ్రాహ్మణ పరిషత్ భవనం లో ఉగాది కవిసమ్మేళనం ప్రారంభం అవుతుందని తెలిపారు. సిద్దిపేట కు చెందిన కవులు ఈ కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు.. 6:30 కి పంచాంగ శ్రవణం ప్రారంభం అవుతుందని తెలిపారు.. ప్రముఖ గేయ రామాయణ గాధ కథకులు బ్రహ్మశ్రీ రుక్మాభట్ల నరసింహ రామశర్మ, గారు పంచాంగ శ్రవణం చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా సిద్దిపేట పేటకు చెందిన వివిధ రంగాల్లో సేవలు అం దిస్తున్న ప్రముఖులకు సన్మానం చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్య అతిధి హరీష్ రావు చేతుల మీదుగా సన్మానం చేస్తారని తెలిపారు.. కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ జెడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట లో 40 ఏండ్ల క్రితం మాజీ సీఎం కేసీఆర్ దేశం లోనే మొట్టమొదటి బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని ప్రభుత్వ నిధులతో నిర్మింప జేశారని తెలిపారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సుమారు కోటి రూపాయల నిధులతో పరిషత్ భవనాన్ని ఆధునీకరింపజేశారని తెలిపారు. హరీష్ రావు సూచన మేరకు పరిషత్ భవనం లో ఉగాది ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని సిద్దిపేట పట్టణ ప్రజలు ఈ ఉత్సవానికి హాజరుకావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో దూసకంటి సత్యనారాయణ,, వేలేటి భాస్కర శర్మ, కలకుంట్ల వెంకట నరసింహా చార్యులు, కలకుంట్ల రంగాచార్యులు, కలకుంట్ల శేషు కుమార్, జక్కాసపురం నాగరాజు శర్మ, బ్రంహాభట్ల నాగరాజు శర్మ, నాగరాజు శర్మ,శనగల శేఖర్ శర్మ,ఒడితెల రమేష్, శాస్త్రుల విజయ్ కుమార్,, గండికోట రాజు తదితరులు పాల్గొన్నారు .




## భారత రాజ్యాంగాన్ని రక్షించాలి

**ప్రజా క్షేత్రం, జగిత్యాల టౌన్:** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన జైబాపు, జై భీమ్, జై సమ్మిదాన్ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ రియాజ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్నీ రక్షించాలని,అంబేద్కర్ కల్పించిన హక్కుల ను కాపాడాలనే ఉద్దేశ్యంతో జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ చేపట్టడం జరిగిందని అన్నారు. సంవిధాన రక్షణ కోసం భారత సంవిధాన రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, భారత సంవిధాన రక్షణ అందరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీలో కుల, మత భేదం లేకుండా ఎలాంటి వర్గాలు లేకుండా పార్టీని ముందుకు నడిపించాలని అన్నారు.



## జగిత్యాల పట్టణంలో ముందస్తు ఉగాది సంబరాలు

**ప్రజా క్షేత్రం, జగిత్యాల టౌన్:** స్థానిక రామకృష్ణ విద్యా సంస్థల వారి ఎస్ ఆర్ కే ప్రైమ్ స్కూల్ వాణి నగర్ లో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ విశ్వావసు తెలుగు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఉగాది రోజు ప్రత్యేకంగా ప్రతి ఒక్కరూ షడ్రుచులతో కూడిన పచ్చడిని తయారుచేసి రకరకాల పిండి వంటకాలతో సకుటుంబ సమేతంగా నూతన పంచాంగ శ్రావణిని ఆచరిస్తూ జరుపుకోవడం ఈ ఉగాది పండుగ ప్రత్యేకత పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు నేర్పిస్తూ మన సాంస్కృతిక సాంప్రదాయాలను మరియు పండగలను జరుపుకునే భావాన్ని వారికి నేర్పించాలన్న ఒక సదుద్దేశంతో ముందస్తుగా ఉగాది సంబరాలను నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ యాద రామకృష్ణ, రామకృష్ణ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, మరియు ఎస్ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గోపు మునిందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదంలో ముంబై డీసీపీ మృతి

**హైదరాబాద్ మార్చి 29(ప్రజాక్షేత్రం):** నాగర్‌కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ముంబై పోలీసు పోర్ట్ జోన్ డీసీపీ సుధాకర్ పఠానేతో పాటు మరో వ్యక్తి మృతి చెందారు. నాగర్ కర్నూలు జిల్లాలోని ఆమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలో ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇన్నోవా కారు నుజ్జు నుజ్జయింది. కారులోని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదాన్ని పరిశీలించారు. మృతి చెందిన వారిలో ఒకరిని మహారాష్ట్రకు చెందిన పోలీసు అధికారిగా గుర్తించారు. మరో వ్యక్తిని భగవత్‌గా గుర్తించారు.




## అయిదేళ్లలో సంఘం అభివృద్ధి

**ప్రజా క్షేత్రం, కోదాడ:** సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఎర్రవరం పి ఎస్ సి ఎస్ అధ్యక్షుడుఫ్ నలజాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం పి ఎస్ ఎస్ ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గత సంవత్సరం ఆదాయ, వ్యయాలు, 2025 26 బడ్జెట్ చర్చించారు. ఈ సందర్భంగా పిఎస్ఎస్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో సంఘం లాభాల బాటలో పయనించేందుకు ప్రతి సభ్యుడు కృషి చేశారని అన్నారు. రానున్న కాలంలో సంఘాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. పిఎసిఎస్ బ్యాంకులో ఉన్న లాకర్ ను సభ్యులు వినియోగించుకోవాలని, గోల్డ్ రుణాలను నిర్ణీత సమయంలో చెల్లించాలని సభ్యులకు సూచించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, ఇంచార్జ్ కార్యదర్శి మౌలాలి, డైరెక్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నాంపల్లి,మార్చి 29(ప్రజాక్షేత్రం):** నాంపల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం మండల అధ్యక్షురాలు మోగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీఎన్టీయూసీ రాష్ట్ర మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి,ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్ హాజరయ్యారు.స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నమ్మి మోసపోవద్దు

రకుల్ ప్రీత్ సింగ్ బ్రేకప్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. "నమ్మి విడిపోతే ఆ బాధ ఎంతో భయంకరం" అంటూ మాట్లాడిన మాటలు నెట్టింట వైరల్‌గా మారాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, "జీవితంలో అందరికీ ప్రేమ, బ్రేకప్ అనేవి ఉంటాయి. ఇవి నా జీవితంలో కూడా ఉన్నాయి. నేను ఈ బ్రేకప్ వల్ల ఎన్నో నేర్చుకున్నాను. కానీ, ఎవరినైనా మనం బాగా నమ్మి ఆ తర్వాత ఆ వ్యక్తి నుండి విడిపోతే ఆ బాధ అంత భయంకరమైనది ఇంకొకటి ఉండదు. దాన్ని వర్ణించడానికి మాటలు కూడా ఉండవు. ముఖ్యంగా ఒకరిని గుడ్డిగా నమ్మి మోసపోయామే అనే గిల్ట్ ఫీలింగ్ ఎప్పటికీ ఉంటుంది. ప్రేమ అనేది చాలా గొప్పది. అలాగే మన లైఫ్‌లో మనకి ఉన్న లోటు వేరే వాళ్ళు తీరుస్తారని ఎప్పుడూ కూడా నమ్మకం పెట్టుకోకూడదు. మన లైఫ్‌లో ఉన్న లోటుని మనమే తీర్చుకోవాలి తప్ప వేరే వారిపై ఆశపడకూడదు" అని తెలిపింది. ఫస్ట్ టైం తాను జాకీ భగ్నానిని కలిసిన సమయంలో ఇదే విషయాన్ని చెప్పానని, తమ ప్రేమ మొదలైనప్పటి నుండి ఈ విషయాలు చెప్పకుంటూ వచ్చానని తెలిపింది. ఎవరి ఆలోచనలు, అభిప్రాయాలు వారికి ఉంటాయని చెప్పానని, తన ఆలోచన, అభిప్రాయాలు రెండూ నచ్చే జాకీ కూడా మనస్ఫూర్తిగా అర్థం చేసుకున్నాడని వివరించింది. అలా తామిద్దరం పెళ్లి బంధంతో ఒక్కటయ్యామని గుర్తు చేసుకుంది. ప్రస్తుతం రకుల్ మాట్లాడిన మాటలు నెట్టింట వైరల్‌గా మారాయి.





## హీరోని చూసి చాలా భయపడ్డా!

ఒకప్పుడు సౌత్‌లో స్టార్‌గా రాణించిన రెజీనా కసాండ్రా, ప్రస్తుతం బాలీవుడ్‌లో నిలదొక్కుకోవాలని చూస్తున్నది. సన్నీ డియోల్ 'జాట్' మూవీలో నటిస్తున్నది. ఈ సినిమా ఏప్రిల్ 10న విడుదలకు సిద్ధమవుతున్నది. ప్రమోషన్స్ మొదలయ్యాయి. అలా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న రెజీనా మాట్లాడుతూ, "జాట్ మూవీలో నా పాత్ర చాలా ప్రత్యేకం. అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఉంటుంది. ఇప్పటివరకు నేను ఇలాంటి పాత్రలో నటించలేదు. స్క్రీన్ పైన చూస్తే మీరే ఆశ్చర్యపోతారు. అలాగే ఈ సినిమాలో సన్నీ డియోల్ పాత్రను చూసి చాలా భయపడి పోయాను. ఒక దేవుడు దిగివస్తే, ఎలా ఉంటుందో అలా తన నట విశ్వరూపం చూపించారు. షూటింగ్ స్పాట్‌లో ఆయన నటిస్తూ ఉంటే నటన చూసి నేను షాక్ అయిపోయి, భయంలో మునిగి పోయాను. దగ్గరగా చూస్తే చాలా భయమేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన్ని చూడగానే వెన్నులో వణుకు పుట్టింది. ఇక ఈ సినిమా గురించి, హీరో గురించి చెప్పడం కంటే చూస్తేనే మీరు బాగా కనెక్ట్ అవుతారు. బాలీవుడ్‌లో నాకు ఈ మూవీ ప్లస్ అవుతుంది అని అనుకుంటున్నాను. గోపీచంద్ మలినేనికి కూడా బాలీవుడ్ ఎంట్రీకి పర్ఫెక్ట్ మూవీ అని నా అభిప్రాయం. ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది అని కోరుకుంటున్నాను" మూవీ విశేషాలను రెజీనా పంచుకుంది.


## సెలవులపై ఆశలు

'తంగలాన్' మూవీ తర్వాత చియాన్ విక్రమ్ నటించిన భారీ బడ్జెట్ మూవీ 'వీర ధీర శూర'. ఈ సినిమా మార్చి 27న విడుదలైంది. భారీ అంచనాలతో రిలీజ్ అయిన ఈ చిత్రం ఫస్ట్ డే ప్రపంచవ్యాప్తంగా రూ.4 కోట్ల కలెక్షన్స్ సాధించినప్పటికీ, రెండో రోజు భారీగా పడిపోయింది. అరుణ్ కుమార్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ మూవీలో దుషార విజయన్ హీరోయిన్. తమిళంతో పాటు తెలుగులో కూడా విడుదలైంది. ఎస్‌జే సూర్య, 30 ఇయర్స్ పృథ్వీ కీ రోల్స్ పోషించారు. విడుదలకు ముందే ఈ సినిమా ఎన్నో అంచనాలు క్రియేట్ చేసి రూ.30 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. రూ.60 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'వీర ధీర శూర' మొదటి రోజే నిరాశపరిచింది. ఎందుకంటే ఈ సినిమాకి ఊహించుకున్నంత స్థాయిలో ఓపెనింగ్స్ లేవు. దీంతో నిర్మాతలకు చుక్కెదురైనట్టయింది. రెండోరోజు ఆఫ్లైన్, ఆన్లైన్ కలిపి కేవలం రూ.3.50 కోట్ల కలెక్షన్స్ వసూలు చేసినట్టు సమాచారం. తెలుగు సినిమా పోటీ ఎక్కువగా ఉండడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని టాక్. అయితే ఉగాది, రంజాన్ వల్ల వరుస సెలవులు ఉండటంతో సినిమాకి కలెక్షన్స్ పెరుగుతాయన్న హోప్స్‌లో నిర్మాతలు ఉన్నారు.



## కొత్త బిజినెస్

నాగచైతన్య ఇదివరకే పలు వ్యాపారాలు చేస్తున్నప్పటికీ కూడా రీసెంట్‌గా తన భార్య శోభిత సహకారంతో మరో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించాడు. 'షుజి' పేరుతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న రుచులు అన్నింటినీ ఒకే చోట అందించాలనే లక్ష్యంతో ఈ ఫుడ్ బిజినెస్ మొదలు పెట్టినట్లు సమాచారం. ముఖ్యంగా సినిమాల నుండి రిటైర్డ్ అయిన తర్వాత చెఫ్‌గా మారాలనేది నాగచైతన్య డ్రీమ్. అందులో భాగంగానే ఇప్పుడు తన ప్రయత్నంలో భాగంగా తొలి మెట్టు ఎక్కేశారు. ఈ ప్రయత్నానికి భార్య శోభిత ఫుల్ సపోర్ట్ చేస్తున్నది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తూ "మా ప్రయత్నానికి అభిమానుల ఆదరణ, ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉండాలని కోరుతున్నాము" అంటూ ఒక పోస్ట్ షేర్ చేశాడు నాగచైతన్య. కిచెన్‌తో పాటూ అక్కడ పలు వంటకాలు తయారు చేస్తున్న ఫోటోను పోస్ట్ చేశాడు. ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా, సక్సెస్ కావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.




Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR.
Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330